LVPEI
So that all may see
LV Prasad Eye Institute

# వార్తలు @ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

మార్చి 2021



ఎల్విపిఇఐ వ్యవస్థలోని మరియు వెలుపలి సర్జన్లకు 50,000+ కార్నియాల పంపిణీతో హైదరాబాద్‌లోని ఎల్విపిఇఐ నేత్రనిధి, రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి, మరొక మైలురాయిని అధిగమించింది. 1987లో స్థాపించబడిన ఈ నేత్రనిధి ఇప్పటికి అనేక సంవత్సరాలుగా ప్రతి సంవత్సరమూ 2000+ కార్నియాలను నిలకడగా పంపిణీ చేస్తున్నది. ఎల్విపిఇఐలో మార్పిడుల సంఖ్య 38,655 - ఎక్కడైనా ఒక్క సంస్థలో ఇది అత్యధికం కావచ్చు. నేత్రనిధిలో అత్యుత్తమ అంతర్జాతీయ కేంద్రంగా గుర్తింపుపొందిన ఎల్విపిఇఐ ప్రస్తుతం భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో నేత్రనిధుల స్థాపనకు భాగస్వాములతో సహకరిస్తున్నది. ఇటువంటి ఒక నేత్రనిధి రిషీకేష్‌లో ఎయిమ్స్‌లో ఉన్నది. రెండు సంవత్సరాలలోనే ఈ నేత్రనిధి 194 కార్నియాలను సేకరించగలిగింది.

ఎల్విపిఇఐలో ఆవిష్కరణ & సాంకేతికత సంస్థ డిఎన్ఎలో ఒక భాగంగా మారింది. భౌగోళిక మరియు ఆర్థిక సవాళ్ళు ఉన్నప్పటికీ, ఎల్విపిఇఐ తన సాంకేతిక-సమర్థక రోగి సంరక్షణా నమూనాద్వారా గ్రామీణ సమాజాలలో అవసరం ఉన్న లక్షలాదిమందిని చేరుకోగలుగుతున్నది, వారికి ప్రాథమిక మరియు ద్వితీయశ్రేణి నేత్ర సంరక్షణను అందించగలుగుతున్నది. ఈ వ్యవస్థను నిర్మించడంలో తమ ఉదార మద్దతును ఇచ్చిన మా భాగస్వాములందరికీ మా ధన్యవాదాలు.




## పురస్కారాలు మరియు గౌరవాలు



**డా జావేద్ అలీ:**
ఫ్రాంటీయర్స్ ఇన్ ఫిజియాలజీ - సెక్షన్ ఆఫ్ క్రానియోఫేషియల్ బయాలజీ సంపాదకవర్గంలో చేరడానికి ఆహ్వానించబడ్డారు. ఇది ఆయన 14వ సంపాదకవర్గ నియామకం.



**డా కొందూరి రంజిత్:**
మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (మణిపాల్ యూనివర్సిటీ) పీహెచ్ డి ప్రదానం చేసింది; పర్యవేక్షకులు:
డా సావిత్రి శర్మ మరియు డా ఎస్ శివాజి

## తాజా వార్తలు

ది షాంపాలిమౌడ్ రిసర్చ్ సింపోజియంలో ప్రపంచమంతటినుంచీ పేరుప్రఖ్యాతులున్న వక్తలు పాల్గొన్నారు. వార్షిక ఉపన్యాసాన్ని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలోని డేవిస్ ఐ సెంటర్‌లో ఎండోడ్ ఛైర్ నిర్వహిస్తున్న ఆఫ్థల్మాలజీ ప్రొఫెసర్ డా పాల్ సీవింగ్ 'హ్యూమన్ ఆక్యులర్ జెనె థెరపీ అండ్ ఎక్స్-లింక్డ్ రెటినోస్కిసిస్' అంశంపై వెలువరించారు. ఆయన అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్‌లోని నేషనల్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ఈఐ) పూర్వ డైరెక్టర్ కూడా. ఆంటోనియో షాంపాలిమౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు డా లియోనోర్ బెలెజా ఎల్విపిఇఐతో తమ దృఢ భాగస్వామ్యంగురించి మాట్లాడారు.

హైదరాబాద్‌లోని మాదాపూర్ సిటీ సెంటర్ 'లాహోటి ఐ సెంటర్'గా పేరు పెట్టబడింది. శ్రీ సురేష్‌చంద్ర లాహోటి (ఛైర్మన్ ట్రస్టీ) కుటుంబం ప్రారంభించిన ఒక కుటుంబ ట్రస్ట్ - రాయ్ సాహెబ్ పన్నాలాల్‌జీ హీరాలాల్‌జీ లాహోటి ట్రస్ట్ సౌజన్యంతో దీని స్థాయి పెంచబడింది. అధికార ప్రారంభోత్సవానికి ఐక్యరాజ్యసమితిలో భారతదేశ పూర్వ శాశ్వత ప్రతినిధి శ్రీ సయ్యద్ అక్బరుద్దీన్ ముఖ్య అతిథిగా విచ్చేసారు.






విజయవాడలోని కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం పదవ వార్షికోత్సవాన్ని అత్యంత అభిరుచి మరియు జాగరూకతతో జరుపుకున్నారు. 'అందరూ చూడగలిగేటట్లు' అనే ఎల్విపిఇఐ లక్ష్యం దిశలో సిబ్బంది అంకితభావం మరియు నిబద్ధతను ప్రశంసించారు.

చాలా విస్తృతమైన తన పూర్వ విద్యార్థి వ్యవస్థపట్ల ఎల్విపిఇఐ ఎంతో గర్విస్తున్నది. మొట్టమొదటి వర్చువల్ ఆఫ్థల్మాలజీ అల్యుమ్ని సమావేశానికి 200కు పైగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. కోవిడ్-19 కొత్త రీతులు మరియు టీకాపై ఒక ప్రత్యేక అతిథి ఉపన్యాసంనుంచి, జ్ఞాపకాలను నెమరువేసుకోవడంనుంచి ఒక ఉల్లాసభరితమైన హాస్య నాటకంతో, ఇది నిజంగా ఎంతో విలువైన కార్యక్రమం.







#కరోనాపైపోరాటానికిఐక్యత
కోవిడ్-19 టీకా రెండవ డోస్ వ్యవస్థ అంతటా ప్రస్తుతం ఇవ్వబడుతున్నది.




ప్రపంచ కాన్సర్ దినం సందర్భంగా గతి లిమిటెడ్ & ది ఫౌండేషన్ ఆఫ్ హిజ్ మెజెస్టీ భాగస్వామ్యంతో ఎల్విపిఇఐ హైదరాబాద్ ప్రాజెక్ట్ - జీవన్ కోపింగ్ విత్ కాన్సర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎల్విపిఇఐలో రెటినోబ్లాస్టోమాకు (కంటి కాన్సర్) చికిత్స పొందుతున్న పేద రోగులకు కెమో తరువాతి మద్దతు, మానసిక కౌన్సిలింగ్‌తోసహా సంరక్షణ పూర్తి వృత్తాన్ని అందజేయడం ఇది లక్ష్యంగా పెట్టుకున్నది.

ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రిహాబిలిటేషన్ దృష్టి లోపం ఉన్నవారికి సమగ్ర పని వాతావరణాన్ని మరియు సమాన అవకాశాలను ప్రోత్సహించడానికి ఓరియెంటేషన్ సెషన్ల శృంఖలను నిర్వహించింది. ఇవి ఈ క్రిందివాటిపై దృష్టి సారించాయి:

- యజమానులు: వారికి ఈ బృందం నిజమైన సామర్థ్యంపై అవగాహన కల్పించడం, సెషన్లలో వైకల్యం మరియు కార్పొరేట్ రంగాలకు చెందిన నిపుణులు ప్రధాన వక్తలుగా ఉన్నారు.
- వైకల్యం ఉన్న యువత: సోషల్ సెక్యూరిటీ & ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటీ (ఎస్ఎస్ఈపిడి) విభాగం అందజేస్తున్న వివిధ పథకాలు మరియు ప్రయోజనాలను ఉపయోగించుకోవడంపట్ల వారికి అవగాహన కల్పించారు.

## శిక్షణ మరియు సామర్థ్యం

జెఫర్సన్ యూనివర్సిటీ మరియు విల్స్ ఐ హాస్పిటల్ నిర్వహించిన రిసెర్చ్ మెథడాలజీ మరియు బయోస్టాటిస్టిక్స్ వర్క్‌షాపులో ఎల్విపిఇఐ క్లినికల్ రిసెర్చ్ బృందం సంచాలకులుగా మరియు నిపుణులుగానూ చురుకుగా సహకరించారు మరియు మద్దతునిచ్చారు. జ్ఞానం పంచుకోవడానికి మరియు సామర్థ్యాన్ని పెంచడానికి ఉద్దేశించిన ఇటువంటి అంతర్జాతీయ వేదికలలో క్రియాశీలకంగా చొరవ తీసుకోవడానికి ఎల్విపిఇఐ ప్రాధాన్యత ఇస్తుంది.

ఎల్విపిఇఐ విద్యా కేంద్రంగా ఉన్న ఎకో కార్నియల్ ఇన్‌ఫెక్షన్ క్లినిక్ ఈ ఫిబ్రవరిలో నాలుగు సంవత్సరాలను పూర్తి చేసుకుంది. దేశం మరియు ప్రపంచం అంతటినుంచీ నేత్ర సంరక్షణా నిపుణుల శిక్షణ మరియు సామర్థ్యం పెంపుదలలో ఇది ఒక గణనీయమైన పాత్ర వహించింది. క్లినిక్ 132 సెషన్లను, 320 కేసు ప్రెజెంటేషన్లను మరియు 12 బోధనోపన్యాసాలను నిర్వహించింది.




ది స్టాండర్డ్ ఛార్టర్డ్-ఎల్విపిఇఐ అకాడమీ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్ 19 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించింది. వీటివలన 930కు పైగా ట్రెయినీలు ప్రయోజనం పొందారు. ఈ కార్యక్రమాలలో, పాల్గొన్నవారికి తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌నుండి క్రెడిట్ పాయింట్లను పొందిన మొట్టమొదటి ఎల్విపిఇఐ వర్చువల్ కార్యక్రమం విట్రోరెటినల్ సర్జరీ మాస్టర్ క్లాస్.

## విరాళం ఇవ్వండి - చూపును రక్షించండి, పన్ను ఆదా చేయండి



దృష్టిని అంతంచేసే కంటి సమస్యల రంగంలో పరిశోధనకు మద్దతునివ్వండి. ఎల్విపిఇఐ హైదరాబాద్ ఐ రిసర్చ్ ఫౌండేషన్‌కు ఇచ్చిన విరాళాలకు 100% పన్ను రాయితీ పొందండి.

మా వెబ్‌సైట్ ద్వారా ఆన్ లైన్లో విరాళం ఇవ్వడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చెయ్యండి.